

2 లో

## అదుపుతప్పి పంట కాలువలో పడిన బైక్...వ్యక్తి మృతి

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జూన్: 13 గురువారం సంపుటి: 28 సంచిక: 142

# ఎపి లో కొలువు తీరిన అమాత్యులు వీరే!



అగ్ని న్యూస్,విజయవాడ: ఆంధ్రప్రదేశ్లో ఎన్డీఏ కూటమి కొలువుదీరింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో 164 స్థానాల్లో విజయం సాధించిన టీడీపీ-జనసేన- బీజేపీ కూటమి..వైసీపీని 11 సీట్లకే పరిమితం చేసింది. బుధవారం ఏపీ ముఖ్యమంత్రిగా నాలుగోసారి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ నజీర్ అహ్మద్ చంద్రబాబుతో ప్రమాణం చేయించారు. కేసరపల్లి ఐటీ పార్కు లో ప్రమాణ స్వీకార మహోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ ప్రమాణస్వీకారోత్సవానికి ప్రధాని మోదీ సహా ఎన్డీయే నేతలు, రాజకీయ, సినీ ప్రముఖులు హాజరయ్యారు.మొదట ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం అనంతరం గవర్నర్ మంత్రులతో ప్రమాణం చేయించారు.మొదట జనసేన అధినేత పవన్కళ్యాణ్, అనంతరం నారా లోకేష్ ప్రమాణ స్వీకారం చేశారు.

### ప్రమాణం చేసిన మంత్రులు వీరే..

కొణిదెల పవన్ కళ్యాణ్,నారా లోకేష్, కింజారపు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, నాదేండ్ల మనోహర్, పొంగురు నారాయణ, వంగలపూడి అనిత, సత్యకుమార్ యాదవ్, నిమ్మల రామానాయుడు, మహ్మద్ ఫరూక్, ఆనం రామనారాయణ రెడ్డి, పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్థసారథి,బాల వీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్, కందుల దుర్గేష్, గుమ్మడి సంధ్యారాణి, బీసీజనార్ధన్ రెడ్డి, టీజీ భరత్, ఎస్. సవిత, వాసంశెట్టిసుభాష్, కొండపల్లి శ్రీనివాస్, మండిపల్లిరామ్ ప్రసాద్ రెడ్డి, సీఎంతో కలిపి కేబినెట్లో 25మంది మంత్రులు ఉండనున్నారు. చంద్రబాబు కాకుండా 12 మంది ఓసీ లకు మంత్రి పదవులు దక్కాయి. ఓసీల్లో కాపు-4, కమ్మ -4, రెడ్డి -3, వైశ్య-1 చొప్పున మంత్రి పదవులను కేటాయించారు.బీసీ- 8, ఎస్సీ- 2, ఎస్టీ-1, మైనారిటీ -1 చొప్పునమంత్రి పదవులు దక్కాయి.ఇక చంద్రబాబు కేబినెట్లో ముగ్గురు మహిళలకు మంత్రి పదవులు దక్కాయి. గుంటూరు, అనంతపురం,కర్నూలు జిల్లాల నుంచి ముగ్గురు చొప్పున మంత్రి పదవులు పొందారు.

## కొణిదెల పవన్ కళ్యాణ్ అనే నేను..

### - మంత్రిగా పవన్ కళ్యాణ్ ప్రమాణం



అగ్ని న్యూస్,విజయవాడ:జనసేన అధినేత కొణిదెల పవన్ కల్యాణ్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆంధ్రప్రదేశ్ మంత్రిగా కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రమాణస్వీకారం చేశారు. దైవ సాక్షిగా ప్రమాణం చేసిన జనసేనాని పవన్ ప్రమాణ స్వీకారం సందర్భంగా సభా ప్రాంగణం పవన్ నామస్మరణతో మారుమోగిపోయింది. ప్రమాణ స్వీకారం అనంతరం చిరంజీవి పాదాలకు పవన్ నమస్కారం చేశారు.

## ఏబీవీపీ నాయకుడు నుంచి రాష్ట్ర మంత్రి వరకు

### సత్య కుమార్ రాజకీయ నేపథ్యం ఇదే



అగ్ని న్యూస్,విజయవాడ: బీజేపీ తరఫున సత్య కుమార్ యాదవ్ రాష్ట్ర మంత్రివర్గంలో అవకాశం దక్కింది. ఉమ్మడి చిత్తూరు జిల్లా మదనపల్లికి చెందిన సత్య కాలేజీ రోజుల్లో ఏబీవీపీ నాయకుడు గా గుర్తింపు పొందారు. కొంతకాలం మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడికి పర్సనల్ సెక్రటరీగా పని చేశారు. 2018లో బీజేపీ జాతీయ కార్యదర్శిగా నియమితులయ్యారు. ప్రస్తుతం అండమాన్ నికోబార్ కు బీజేపీ ఇన్చార్జ్ గాను ,యూపీ సహ ఇన్చార్జ్ గా ఉన్నారు.ఈ ఎన్నికల్లో ధర్మవరం నుంచి బీజేపీ తరపున కూటమి అభ్యర్థిగా కేతిరెడ్డి పై విజయం సాధించారు. ఎనిమిది మంది బీజేపీ ఎమ్మెల్యేలు ఉండగా,మంత్రిగా సత్య కుమార్ కి అవకాశం దక్కింది.

## ఉమ్మడి ప్రకాశం జిల్లా మంత్రులు వీరే






అగ్ని న్యూస్,ఒంగోలు: టీడీపీ-జనసేన-బీజేపీ ప్రభుత్వం కొలువు తీరింది. ముఖ్యమంత్రిగా నాలుగోసారి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. కాగా ప్రకాశం జిల్లా నుంచి ఇద్దరికి మంత్రి పదవులు దక్కాయి. కొండపి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ డోలా బాలవీరాంజనేయ స్వామికి,అద్దంకి నియోజకవర్గ ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ కు మంత్రి వర్గంలో చోటు కల్పించారు.ఈ మేరకు వారు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. అయితే వీరికి ఏ శాఖలు ఇస్తారనే దానిపై స్పష్టత లేదు.

## అదుపుతప్పి పంట కాలువలో పడిన బైక్...వ్యక్తి మృతి

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలోని బోడపాడు రోడ్ లోని చెరువు పంట కాలువలో లో అదుపుతప్పి బైక్ పడిన ఘటనలో వ్యక్తి మృతి చెందాడు. తర్లుపాడు మండలం బుడ్డ పల్లి గ్రామానికి చెందిన బత్తుల బాజీ బాబు  మార్కాపురం పట్టణంలో మంగళవారం రాత్రి  మద్యం సేవించి తర్లుపాడు మండలం బుడ్డపల్లి కి మోటార్ సైకిల్ పై వెళుతూ అదుపుతప్పి మార్కాపురం పట్టణం బోడపాడు రోడ్ లోని చెరువు పంట కాలువలో  మోటార్ సైకిల్ తో సహా పడడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు.ఇతను మార్కాపురం పట్టణంలో గుంటక రామచంద్రారెడ్డి వద్ద జెసిబి ఆపరేటర్ గా 2 నెలల నుండి పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. సంఘటన స్థలానికి మార్కాపురం పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ అబ్దుల్ రెహమాన్ చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.






## ఎర్రచందనం తరలిస్తున్న ఇద్దరు నిందితులు అరెస్ట్

అగ్ని న్యూస్, కొమరోలు:  మండలంలోని చింతలపల్లి గ్రామం వద్ద ఎర్రచందనం అక్రమంగా తరలిస్తున్న ఇద్దరిని టాస్క్ ఫోర్స్ అధికారులు బుధవారం పట్టుకున్నారు.వారి నుంచి 107 ఎర్రచందనం దుంగలు, ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నారు. ఎర్రచందనం దుంగలు కొమరోలు నుంచి హైదరాబాద్ కు తరలిస్తుండగా పట్టుకున్నట్లు అధికారులు తెలిపారు.ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారని అధికారులు పేర్కొన్నారు.

## ఏపీ కేబినెట్లో అతి చిన్న వయసున్న మంత్రి అనిత



అగ్ని న్యూస్,అమరావతి:

చంద్రబాబు నాయుడు కేబినెట్లో అత్యంత చిన్న వయస్సు ఉన్న మంత్రి గా వంగలపూడి అనిత (40) నిలిచారు. ఆమె తర్వాత నారా లోకేశ్ (41), కొండపల్లి శ్రీనివాస్ (42), మండిపల్లి రామప్రసాద్ రెడ్డి (42) ఉన్నారు.70 ఏళ్లు దాటిన మంత్రులుగా ఎన్ఎండీ ఫరూక్ (75), చంద్రబాబు (74), ఆనం రామనారాయణరెడ్డి (71)ఉన్నారు. అలాగే 50 నుంచి 70 ఏళ్ల మధ్యలో 15 మంది మంత్రులు ఉన్నారు.

## అమరావతిలో ప్రమాణస్వీకారం... యర్రగొండపాలెం లో సంబరాలు



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు 4వ సారి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా యర్రగొండపాలెం పట్టణంలోని ఎన్ టి ఆర్ సెంటర్ వద్ద టీడీపీ కూటమి శ్రేణుల ఆధ్వర్యంలో టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి జోహార్ ఎన్టీఆర్జై చంద్రబాబు అంటూ నినాదాలు చేశారు. అనంతరం స్వీట్లు పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ,జనసేన , బీజేపీ  శ్రేణులు పాల్గొన్నాయి.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే  only soft copy

# కంభం లో ఎన్డీఏ కూటమి సంబరాలు



అగ్ని న్యూస్,కంభం: పట్టణంలోని మెయిన్ బజార్ లో ఎన్డీయే కూటమి ఆధ్వర్యం లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి గా కొణిదెల పవన్ కళ్యాణ్, తెలుగుదేశం పార్టీ ,భారతీయ జనతా పార్టీ మంత్రుల ప్రమాణ స్వీకార మహోత్సవం పురస్కరించుకొని కంభం మెయిన్ బజార్ నందు కూటమి తెలుగుదేశం కోనపల్లె మాజీ సర్పంచ్, ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ నాదెళ్ల శ్రీనివాసులు ,బాదం మనోహర్ , కంభం పట్టణ నాయకులు ప్రముఖులు కార్యక్రమము వారి చేతుల మీదుగా ఘనంగా బాణాసంచా పేల్చి కేక్ కటింగ్ చేసి, మిఠాయిలు , పంచుకొని ఎన్డీఏ కూటమి పండగ వాతావరణం చేయడం జరిగింది. గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డికి అభినందనలు తెలియజేస్తూ ఈ కార్యక్రమ వేడుకకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ,జనసేన కార్యకర్తలు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధ్వాన్నంగా త్రాగునీటి ట్యాంక్

## - పట్టించుకోని పాలకులు



అగ్ని న్యూస్, పెద్దారవీడు: మండలంలోని తంగిరాలపల్లి గ్రామ పంచాయితీలో మసీదు వద్ద ఉన్న నీళ్ల ట్యాంకు అధ్వాన్నంగా మారింది. ట్యాంకు నుండి నీరు వృధాగా పోతున్నా దీనిని పట్టించుకునే నాధుడే లేడు. ఆ గ్రామానికి గతంలో జల జీవన్ పథకం క్రింద పైప్ లైన్ ఇంటింటికి కుళాయిలు మంజూరయ్యాయి. అరకొరగా పనులు చేసి స్థానిక పాలకులు డబ్బులు స్వాహా చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి జల జీవన్ పథకం కింద మంజూరైన బోరుని అదే గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధి తన ఇంటి పైకి పైపులైను వేసుకొని వాడుకోవడం పట్ల గ్రామంలో నిరసన వ్యక్తం చేస్తున్నారు.మరొక బోరు వేసి బిల్లు మంజూరు అయ్యేంతవరకు మాత్రమే నీరు ఇచ్చి తర్వాత దానిని పట్టించుకున్న దాఖలాలు లేవు అని ఆరోపణలు వినిపిస్తున్నాయి.గ్రామంలో ఉండే ప్రజలు నీటికోసం అనేక ఇబ్బందులు పడుతున్నారు. కనీసం గ్రామంలో ఉన్న నీళ్ల ట్యాంకులను శుభ్రం చేసే నాధుడే కరువయ్యారు. ఇప్పటికైనా గ్రామంలో ఉండే అన్నీ వాటర్ ట్యాంక్ లను శుభ్రం చేసి మంచి నీరుని అందించాలని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో ఉండే ట్యాంకుల్ని శుభ్రం చేయించి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు. జల జీవన్ పథకం క్రింద గ్రామంలో ఎన్ని బోర్లు మంజూరయ్యాయి, ఆ బోర్ల ద్వారా గ్రామంలో ఉండే ప్రజలకు నీరు అందుతుందా లేదా అని సంబంధిత అధికారులతో పూర్తిగా విచారించి నీటి సమస్య తీర్చాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.


# బడబ్బు వసూలు చేసే షరాబు పర్మినెంట్ ఉద్యోగస్తులా ఔట్ సోర్సింగ్ వారా?

**- ఉద్యోగం ఒకరిది, చేస్తుంది మరో ఇద్దరు**

**- పని చేయకున్నా జీతాలు తీసుకుంటున్నది ఎంతమంది...**







అగ్ని న్యూస్,చిలకలూరిపేట: పురపాలక సంఘ పరిధిలో ప్రజల డబ్బు పన్ను రూపంలో వసూలు చేయాల్సిన అధికారులకు జవాబుదారీతనం కొరవడింది. 10 రూపాయలు మున్సిపాలిటీలో చలానా కట్టాలన్న ఒక పద్ధతి ప్రకారం షరాబు వద్దకు వెళ్లి కట్టాల్సిందే. మున్సిపల్ పరిధిలో ఏ లావాదేవీలు చేయాలన్నా సాయంత్రం కల్లా షరాబు వద్దకు డబ్బు వచ్చి మున్సిపాలిటీ ఖాతాలో బ్యాంకులో జమ చేయవలసింది.అటువంటి షరాబ్ కు సంబంధించిన శాఖలో కొద్ది నెలల క్రితం దొంగలు పడి అంతా దోచుకున్నారు. ఈ విషయం కాస్త ఆ నోటా ఈ నోటా చేరి పుర ప్రజలకు దావానంలా వ్యాపించటం తో కౌన్సిల్ సమావేశంలో అధికార ప్రతిపక్ష కౌన్సిల్ సభ్యులు మున్సిపల్ కార్యాలయంలో జరుగుతున్న ప్రజాధనం దోపిడీ పై సమాధానం చెప్పాలని డిమాండ్ చేయడంతోమున్సిపల్ చైర్మన్ రఫాని సూచనమేరకు ప్రధాన అధికారి ఇచ్చిన సమాధానం దొంగలేం పడలేదు.కానీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి కొంత అవకతవకలకు పాల్పడిన మాట వాస్తవం. మీరు అనుకునేంత డబ్బులు గౌల్ మాల్ కాలేదని సాక్షత్తూ కౌన్సిల్ సమావేశంలో ఆ ప్రధాన అధికారి జవాబు చెప్పడం జరిగింది.అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పినఅధికారులుసూత్ర దారులు ఎవరు.పాత్ర దారులు ఎంతమంది వాటాలు పంచుకున్నారు.అవియేవి వివరాలు బహిర్గతం చెయ్యకుండా నామమాత్ర పుపెనాల్టీలు విధించి తూతు మంత్రంగా సదరు ఔట్ సోర్సింగ్ ఉద్యోగిని తొలగించి మొక్కుబడిగా ఆ ఫైలు మూసివేశారు. అదంతా గతం. కానీ నేడు మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ ఉద్యోగిని నియమించి చేయవలసిన పనులు ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తుల తో చేయిస్తూ అందిన కాడికి దోచుకోవటం దాచుకోవటమే పనిగా వ్యవహరిస్తున్నారు. అదేమంటే చిలకలూరిపేట పురపాలక సంఘ ప్రధాన అధికారి తమను నియమించారని చెప్తున్నారు. గతంలో షరాబు లోనే ఒకసారి 45 నుండి 70 లక్షల వరకు అవినీతి జరిగిందని రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు సైతం మున్సిపాలిటీలో ఎంక్వయిరీ చేసిన సంఘటన మరువక ముందే.... 13 లక్షల కుంభకోణం జరిగిందని మున్సిపల్ అధికారులుకౌన్సిలర్లు మొత్తం గగ్గోలు పెట్టిన అటువంటిదేమీ జరగలేదని చెప్తున్నారా సదరు అధికారులు. ఈ కుంభకోణాలు జరగడానికి ఉన్నత అధికారి పాత్ర ఎంత అని పలువురు టిడిపి కౌన్సిలర్లు బహిరంగంగా విమర్శిస్తున్నా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పెట్టి గత ప్రభుత్వం హయాంలో వారు రికమండేషన్ చేసిన వారికి ఉద్యోగాలు ఇవ్వటం వారి ఇష్టం వచ్చినట్టు డబ్బులు వసూలు చేస్తున్న చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న ఆ ఉన్నతాధికారుల పై గతంలోనే స్పందన లో ఫిర్యాదు చేసి. విజిలెన్స్ ఎంక్వైరీ వేయాలని పలువురు కోరియున్నారు.ఇప్పటివరకు షరాఫ్ డిపార్మెంట్లో జరిగిన కుంభకోణాల మొత్తం విచారణ జరిపి ఎవరి పాత్ర ఎంత ఉందని తప్పు చేసిన ఉద్యోగులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని పలువురు టిడిపి కౌన్సిలర్లు బహిరంగంగా కోరుతున్నారు.

# చంద్రబాబు ప్రమాణ స్వీకారం సందర్భంగా అన్నదానం



అగ్ని న్యూస్, పొదిలి: మార్కాపురం తెలుగుదేశం శాసనసభ్యులుగా కందుల నారాయణ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిచి ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా పొదిలి ప్రకాష్ నగర్ లో తెలుగుదేశం నాయకులు మౌలాలి భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.అన్నదాన కార్యక్రమానికి ప్రకాష్ నగర్ ప్రజలు భారీగా పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, షాహిద్, ముల్లా రబ్బాని, యువ నాయకులు గిద్దలూరు శ్రీకాంత్ తదితరులు పట్టణ, మండల తెలుగుదేశం నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## పొదిలి ఆర్టిసి కార్గో నిర్వహకులకు నోటిసులు






**- కార్గో సిబ్బంది నిర్లక్ష్యం పై మీడియా లో కధనాలు**

**- స్పందించిన ఆర్.యం సుధాకర్**

అగ్ని న్యూస్,పొదిలి: ఆర్టిసి కార్గో నిర్వహకుల నిర్లక్ష్యం కారణంగా పొదిలి కి చెందిన వ్యక్తికి రూ50 వేలు నష్టపోవలసిన పరిస్థితి పై మీడియా లో వచ్చిన కధనాలకు ఆర్టిసి ఆర్.ఎం సుధాకర్ బాబు స్పందించారు.కార్గో పై వస్తున్న ఆరోపణలపై అధికారులను నివేదిక ఇవ్వాలని కొరినట్లు సమాచారం.వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందీ కలగకుండా కార్గో నిర్వహించాలని బాధ్యతగా సమాధానం చెప్పే విధంగా చుడాలని పొదిలి అధికారులను కొరినట్లు సమాచారం.సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కాంట్రాక్టర్ అగ్రిమెంట్ రద్దు చేస్తామని తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నేడు మంత్రులకు శాఖలు కేటాయిస్తా

**- సిఎం చంద్రబాబు**



అగ్ని న్యూస్, విజయవాడ: పరిపాలనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేశారు. బుధవారం ఆయన ఉండవల్లి లోని తన నివాసంలో మంత్రులతో సమావేశం నిర్వహించారు.గతంలో తాను సీఎం(2014-19)గా ఉన్నప్పటి పరిస్థితి, ఆ తర్వాతి నుంచి ఇప్పటి వరకు ఉన్న పరిస్థితిని మంత్రులకు ఆయన వివరించారు. మంత్రుల అభీష్టాలు,వారి సమర్ధత మేరకు నేటి సాయంత్రం లోగా శాఖలు కేటాయిస్తా అని బాబు స్పష్టం చేశారు. ఇచ్చిన శాఖకు పూర్తిస్థాయి న్యాయం చేయాల్సిన బాధ్యత మంత్రులదే అనిబాబు చెప్పారు.



# ముఖ్యమంత్రి గా నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి గా పవన్ కళ్యాణ్,ఇతర మంత్రులు ప్రమాణ స్వీకార దృశ్యాలు..





















ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy


V GROW
DEVELOPERS
సిరి క్షేత్రం
తక్కువ పెట్టుబడి.. ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...
60 ఎకరాల విస్తీర్ణంలో
గజం కేవలం
746/-
రూపాయిలు మాత్రమే
మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల
కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్
మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822
30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని
కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.
కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ,
దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL

*... Enter to Learn – Leave to Serve ...*

# ANDHRA KESARI VIDYA KENDRAM

# AKVK

## Junior, Degree & P.G. College

**PRIVATE COLLEGE**

క్రమశిక్షణాయుతమైన
విద్యకు ఖచ్చితమైన భరోసా...



Anjaiah Road, Ongole,
Prakasam Dist. A.P. 523 002
Cell : 833104 1187
833104 1188

**ADMISSIONS OPEN 2024-2025**

**INTERMEDIATE**
M.P.C | C.E.C
Bi.P.C | H.E.C
M.E.C | M.L.T

**DEGREE COURSES**
B.Sc | B.C.A
B.Com | B.A

**PG COURSES**
M.Sc
M.Com



Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)